andhrajyothy.com
గురువారం ఉష్ణోగ్రత గరిష్ఠం 33.6 ; కనిష్ఠం 21.4

ఆంధ్రజ్యోతి



కామారెడ్డి
జిల్లా వార్తలు

5

శుక్రవారం 20 జూన్ 2025




సాగు సందడి

కామారెడ్డి, జూన్ 19(ఆంధ్రజ్యోతి):
జిల్లా వ్యాప్తంగా చిరుజల్లులు పడుతున్నాయి. తొలకరి జల్లులు కురుస్తుండడంతో అన్నదాతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. జిల్లాలో చిరు జల్లులు పడడంతో రైతులు వానాకాలం పంటల సాగుకు సిద్ధమవుతున్నారు. పొలాలను సాగు కోసం సిద్ధం చేసే పనిలో పడ్డారు. పశువుల ఎరువులను పొలాలకు తరలిస్తున్నారు. దుక్కులు దున్ని సిద్ధం చేసుకుంటున్నారు. తొలకరి జల్లు పలుకరించడంతో విత్తనాలు విత్తుకునేందుకు అన్ని పనులు పూర్తి చేసుకుంటున్నారు. జిల్లాలో వ్యవసాయ పనులు మొదలయ్యాయి. చిరుజల్లులు పడుతుండడంతో ఆరుతడి పంటలు సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఇప్పటికే సోయా, మొక్కజొన్న, పత్తి, పప్పుదినుసు పంటల విత్తనాలను విత్తుతూ సాగులో నిమగ్నమయ్యారు. అయితే పంటల సాగు కోసం పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు రోజుల నుంచి రైతు భరోసా నిధులను ఆయా రైతుల ఖాతాలో జమ చేస్తోంది. మరోవైపు పంట రుణాల కోసం రైతులు బ్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. అప్పో సప్పో చేసైనా పంటలు సాగు చేసేందుకు రైతులు సిద్ధమయ్యారు.

ఈ సీజన్‌లో 5.36 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం

ఏటా వానాకాలంలో వ్యవసాయశాఖ సాగు అంచనా సిద్ధం చేస్తోంది. అందుకు తీసుకోవాల్సిన చర్యలతో పాటు
రైతులకు
అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ సారి వానాకాలం సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 5,36,140 ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని అంచనా వేశారు. ఇందులో ఎక్కువగా వరి పంట సాగవుతుందని నిర్ణయించారు. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా వరి 3,18,342 ఎకరాలు, సోయాబీన్ 84,220 ఎకరాలు, మొక్కజొన్న 52,016 ఎకరాలు, పత్తి 34,459 ఎకరాలు, కందులు 21,300 ఎకరాలు, మినుములు 2,993 ఎకరాలు, పెసర్లు 4,347 ఎకరాలు, చెరుకు 4,100 ఎకరాలు ఇతర పంటలు 2,200 ఎకరాలు సాగవుతాయని అంచనా వేశారు. ఈ పంటల సాగుకు తగ్గట్టుగా 1,10,284 క్వింటాళ్లలో విత్తనాలను అందుబాటులో ఉంచారు. ఇప్పటికే రైతులు ఆరుతడి పంటలకు సంబంధించి సోయా, మొక్కజొన్న, పత్తి, పప్పుదినుసు పంటలకు సంబంధించి విత్తనాలను, పచ్చిరొట్ట విత్తనాలను కొనుగోలు చేసి సాగుకు సిద్ధమవుతున్నారు.

96 వేల మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం

జిల్లా వ్యాప్తంగా రైతులకు 96 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కానున్నాయని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారు. వీటిలో 50,908 మెట్రిక్ టన్నుల్లో యూరియా, 33,250 మెట్రిక్ టన్నులలో కాంప్లెక్స్, 13,143 మెట్రిక్ టన్నులలో డీఏపీ, 8,696 మెట్రిక్ టన్నులలో ఎంఓపీ ఎరువులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. ఇందులో ఇప్పటికే యూరియా 10,120 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని, కాంప్లెక్స్ 4,969 మెట్రిక్ టన్నులు, డీఏపీ 1,767 మెట్రిక్ టన్నులలో, ఎన్‌ఓపీ 260 మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే ప్రతీ వానాకాలం సీజన్‌లో పంటల సాగు ఎక్కువగా ఉండడంతో యూరియా వాడకం పెరుగుతోంది. డిమాండ్‌కు తగ్గట్టుగా యూరియా నిల్వలు లేకపోవడంతో ఈ ఎరువుల కొరత ఎదురవుతోంది.

- జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న చిరు జల్లులు
- సాగుకు సిద్ధమవుతున్న రైతులు
- ఆరుతడి పంటల సాగులో నిమగ్నమైన రైతులు
- వరి నారుమళ్లు, దుక్కులు సిద్ధం చేస్తున్న అన్నదాతలు
- విత్తనాలు, ఎరువుల కొనుగోలు
- వానాకాలంలో 5.36 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యే అవకాశం

ఆరుతడి పంటల సాగులో రైతులు బిజీబిజీ

గతేడాది సాధారణ వర్షపాతం కంటే ఎక్కువగానే నమోదైంది. నైరుతి సీజన్‌లో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షం కురిసింది. అయితే జిల్లాలో కురుస్తున్న చిరు జల్లులకు ఆరుతడి పంటలైన సోయా, మొక్కజొన్న, పత్తి, పప్పు దినుసు పంటలు సాగులో రైతులు నిమగ్నమయ్యారు. గత వారం రోజుల నుంచి జిల్లాలో ఆకాశం మేఘావృతం అవుతుండడం, పలు మండలాలు, గ్రామాల్లో చిరుజల్లులు పడుతుండడంతో అన్నదాతల్లో ఆశలు చిగురిస్తున్నాయి. జిల్లాను మాత్రం తొలకరి జల్లులు పలుకరించినా వర్షం అంతంత మాత్రంగానే ఉన్నాయి. మరికొన్ని రోజుల్లో వచ్చే సంవత్సరం లాగానే అత్యధిక వర్షాలే ఉంటాయని వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతుండడంతో రైతులు భారీ వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.

రూ.169.48 కోట్ల రైతు భరోసా నిధుల జమ

జిల్లాలోని 2,47,908 మంది రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు రూ.169.48 కోట్ల నిధులు జమ చేశారు. ఇందులో కామారెడ్డి నియోజకవర్గంలో 59,364 మంది రైతులకు గాను 40.07 కోట్లు, ఎల్లారెడ్డిలో 87,777 మందికి గాను 59 కోట్లు, జుక్కల్‌లో 73,230 మందిగాను 53.02 కోట్లు, బాన్సువాడలో 27,537 మందికి గాను 17.36 కోట్ల నిధులు జమ చేశారు. ఈ నిధులతో పాటు మరిన్ని పెట్టుబడుల నిధుల కోసం బ్యాంకర్లు, వడ్డీ వ్యాపారులను రైతులు ఆశ్రయిస్తున్నారు.

భిక్కనూరులోని ఆధార్ కేంద్రం

భిక్కనూరులో ఆధార్ సేవలు నిలిపివేత

భిక్కనూరు, జూన్ 19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆధార్ సెంటర్ డీఆక్టివేట్ అయ్యింది. గత వారం రోజులుగా ఈ ఆధార్ కేంద్రం మూసి ఉండటంతో ఆధార్ అప్‌డేట్, తేదీలు, ఫోన్ నెంబర్లు మార్చుకోవడానికి వచ్చేవారు, ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం రెవెన్యూ సదస్సులు నడుస్తున్న నేపథ్యంలో రెవెన్యూ అధికారులు అందుబాటులో లేకపోవడం, దీనిపై ఎవరిని అడిగినా సరైనా సమాధానాలు చెప్పకపోవడంతో ఆధార్ కేంద్రానికి వచ్చిన వారు ఏమితోచని స్థితిలో చేసేదిలేక తిరిగి వెళ్లిపోతున్నారు. దీనిపై ఆధార్ కేంద్రం నిర్వాహకుడు శ్రీనివాస్‌ను 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా టెక్నికల్ సమస్య కారణంగా భిక్కనూరు ఆధార్ కేంద్రం డీఆక్టివేట్ అయ్యిందని, మరల ఎప్పుడు ఆక్టివేట్ అవుతుందో తెలియదని తెలిపారు.



కమిషనర్ చాంబర్‌లో నిరసన తెలుపుతున్న మున్సిపల్ సిబ్బంది

ఆదివారం సెలవును అమలు చేయాలి

కామారెడ్డి టౌన్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపల్‌లో అనేక సంవత్సరాల నుంచి అమలు అవుతున్న ఆదివారం సెలవులను యాదావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది కమిషనర్ చాంబర్‌లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీని నమ్ముకుని బతుకుతున్న కార్మికులను ఆదుకోవాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని అన్నారు. మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ కార్మికుల అకౌంట్లలో జమ అయ్యేలా చూడాలని కోరారు. జనభా ప్రతిపాదికన తీసివేసిన కార్మికులను తిరిగి డ్యూటీలోకి తీసుకోవాలని అలాగే డ్యూటీకి రానివారి స్థానంలో బదిలీ పాత పద్ధతిని పెట్టుకునే సౌకర్యం కల్పించాలని అన్నారు. క్యాజువల్ లీవ్‌లు సంవత్సరానికి 15 రోజులు అమలు చేయాలని, జవాన్‌లను తీసివేసి వార్డు ఆఫీసర్లతో పని చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, రాజనర్సు, అరుణ్, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



భూగర్భ జలాల అభివృద్ధికి నీటి కుంటల నిర్మాణమే ఏకైక మార్గం

- ఒక్కో ఫాంపాండ్‌లో 12 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం
- సదాశివనగర్‌లో యుద్ధప్రాతిపదికన నిర్మాణం చేపడుతున్న ఫాంపాండ్, ఇంకుడు గుంతలు

7


నిరుపయోగంగా తమ్మలకుంట చెరువు

- తమ్మలకుంట చెరువు నిండినా తూంల ద్వారా వెళ్లని నీరు
- పొలాలకు నీరందని వైనం
- తూంల ద్వారా పొలాలకు నీటిని సరఫరా చేయాలని కోరుతున్న రైతులు

7

ప్రమాదపు ఘంటికలు.. ఆ వీఐపీ రహదారులు!

- నాగమడుగు నుంచి మాసంపల్లి క్రాసింగ్ వరకు ఏపుగా పెరిగిన ముళ్ల పొదలు
- సిబ్బంది ఉన్నా.. ఫలితం శూన్యం
- పట్టింపులేని పాలకులు, అధికారులు





ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాహుల్ గాంధీ చిత్రపటం వద్ద కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

ఎల్లారెడ్డిలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ఎల్లారెడ్డి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు నిర్వహించారు. కార్యకర్తలతో కలిసి చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ యువతకు ప్రేరణగా నిలిచారన్నారు. దేశాన్ని ఐక్యంగా ముందుకు తీసుకెళ్లే నాయకత్వం ఆయన సొంతమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు మొక్కను అందజేస్తున్న ప్రేమలత అగర్వాల్

బాల్య వివాహాలను అరికట్టాలి

- స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ మెంబర్ ప్రేమలత

కామారెడ్డి టౌన్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను అరికట్టాలని, పిల్లలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలంగాణ స్టేట్ కమిషన్‌ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ మెంబర్ ప్రేమలత అగర్వాల్ అన్నారు. గురువారం రాజీవ్‌నగర్ అంగన్‌వాడీ, బాల సదనం, మైనార్టీ వెల్ఫేర్ హాస్టల్‌ను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు అక్షరభ్యాసం చేయించారు. గర్భిణులకు, బాలింతలకు అందించే సర్వీసెస్ గురించి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్న కమిషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ ప్రమీల, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ స్వర్ణలత, సూపరింటెండెంట్ అరుణ్ భాస్కర్, డిస్ట్రిక్ చైల్డ్‌ప్రొటెక్షన్ ఆఫీసర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



మాచారెడ్డి అటవీ ప్రాంతంలో పోలీసులు, అటవీశాఖ సిబ్బంది మోహరించిన దృశ్యం



ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

అటవీ ఆక్రమణలపై ఉక్కుపాదం

మాచారెడ్డి బీట్ పరిధిలో అక్కాపూర్ అటవీ సమీపంలో 25 ఎకరాలు స్వాధీనం

మాచారెడ్డి, జూన్ 19(ఆంధ్రజ్యోతి): ఆక్రమణకు గురైనా అటవీ భూములపై అటవీశాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. మాచారెడ్డి రేంజ్ అధికారి దివ్య ఆధ్వర్యంలో జిల్లా అటవీశాఖ అధికారులు మాచారెడ్డి బీట్ పరిధిలోని అక్కాపూర్ అటవీ ప్రాంతంలో గురువారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్రమణకు గురై అన్యాక్రాంత మవుతున్న అటవీ భూములను గుర్తించి 25 ఎకరాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులు మాట్లాడుతూ ఎవరైనా మండలంలో అటవీ భూమి ఆక్రమించి సాగు చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గతంలో ఆక్రమణకు గురైన అటవీ సమీపంలో సాగు చేస్తున్న రైతులు మరింత భూమిని ఆక్రమిస్తున్నట్లు తెలిపారు. ఇటువంటి చర్యలు చేపట్టడం చట్టవిరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో రామకృష్ణ, పోలీసు సిబ్బంది, జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎఫ్ఆర్వోలు, సెక్షన్ అధికారులు, మాచారెడ్డి మండల సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడీఓసీ సమావేశ మందిరంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025పై జిల్లా స్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో క్రమం తప్పకుండా శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. అపరిశుభ్ర వాతావరణంలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు పెరిగి అవి మనుషులను కుడితే డెంగ్యూ వ్యాధులు వస్తాయని ఎప్పటికప్పుడు డ్రైనేజీను శుభ్రం చేయాలన్నారు. అన్ని అంగన్‌వాడీలు, పాఠశాలలు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో ప్రత్యేకంగా శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హైరిస్క్ ప్రాంతాలైనా కామారెడ్డి అర్బన్, దేవునిపల్లి, రామారెడ్డి మండలంలోని అన్నారం, లింగంపేట్, మాచారెడ్డి, నిజాంసాగర్ ప్రాంతాల్లో ముందస్తు డెంగ్యూ నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ వ్యాధి నివారణపై అన్ని జిల్లాస్థాయి, పీహెచ్‌సీల స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా పైప్‌లైన్లు లీకేజీ అయి కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అన్ని తాగునీటి ట్యాంకులను శుభ్రపరిచి క్లోరినేషన్ చేయాలన్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణాలు ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని, జిల్లాకు మంజూరైనా ఇళ్ల నిర్మాణాల పనులను వేగవంతం చేయాలన్నారు. అధికారులు ఎప్పటికప్పుడు ఇందిరమ్మ ఇళ్లను సమీక్షించాలన్నారు. ఉపాధిహామీ కూలీలు ప్రతిరోజూ కూలీలు అధికంగా పొందేలా పనులు చేపట్టాలన్నారు. రైతులకు పంట దిగుబడి పెంచేలా ఫాంపాండ్‌ల నిర్మాణం, ఉద్యానవన తోటల పెంపకం, నీటి గుంతల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈజీఎస్‌లో చేపట్టిన గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలు త్వరగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన మేర మొక్కలు నాటాలన్నారు. మెగా ప్లాంటేషన్ చేయాలని, అవెన్యూ ప్యాంటేషన్ చేపట్టాలన్నారు. ప్రతీ మండలంలో సామూహిక మరుగుదొడ్ల కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలన్నారు. స్వయం సంఘాల మహిళా సంఘాల ద్వారా జిల్లాలో ఏర్పాటు చేయబోయే మూడు పెట్రోల్ బంక్‌ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్ చందర్, బీఆర్డీవో సురేందర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

జుక్కల్ ఎన్‌డీసీసీ బ్యాంకు మేనేజర్‌పై విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

జుక్కల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ ఎన్‌డీసీసీ బ్యాంక్ ఇన్‌చార్జి మేనేజర్‌పై నిజామాబాద్ హెడ్ ఆఫీస్ బ్యాంకు ఉన్నతాధికారులు ఆగ్ర హం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించారు. గురువారం 'ఆంధ్రజ్యోతి' జిల్లా ఎడిషన్‌లో 'కర్షకమిత్రకు కమీషన్లు' అనే వార్త కథనం ప్రచురిం చడంతో నిజామాబాద్ ఎన్‌డీసీసీ ఏజీఎం స్పందించి విచారణకు ఆదే శించారు. ఎన్‌డీసీసీ బ్యాంక్ నుంచి కర్షకమిత్ర రుణాలు పొందిన రైతుల వివరాలను నివేదిక రూపంలో హెడ్ ఆఫీస్‌కు పంపాలని ఉన్నతాధి కారులు ఆదేశించారు. దీంతో జుక్కల్ బ్యాంక్ అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయి. జుక్కల్ మండలం నుంచి రైతులు ప్రజా ప్రతినిధులు పత్రికలో వచ్చిన వార్త కథనం చదువుతూ బ్యాంక్ అధికారులకు ఫోన్‌లో మాట్లాడి కమీషన్ల పర్వంపై ఆరా తీశారు. రైతులకు సహాయ సహకారాలు ఇవ్వాల్సిన అధికారులు కమీషన్లపై ఆశపడడం మంచి పద్ధతి కాదని జుక్కల్ మండలం మేధావులు పేర్కొన్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులను జుక్కల్ బ్యాంకు నుంచి తొలగించి ఇతరులను నియమించాలని జుక్కల్ మండల ప్రజలు కోరారు.



తాడ్వాయిలో యూరియా కోసం రైతు వేదిక వద్ద నిరీక్షిస్తున్న రైతులు

యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

తాడ్వాయి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద యూరియా వచ్చిందని తెలిసి రైతులు గురువారం ఉదయం నుంచే నిరీక్షించారు. మండల కేంద్రానికి 420 యూరియా బస్తాలు వచ్చాయని తెలిసి గురువారం ఉదయం నుంచే రైతు వేదిక వద్ద రైతులు పడిగాపులు కాశారు. అధికారులు వచ్చి యూరియా బస్తాలను రైతులకు సరఫరా చేశారు. కానీ రైతులకు సరిపడా యూరియా రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారు. రెండు రోజుల్లో రైతులకు సరిపడా యూరియాను తీసుకువచ్చి పంపిణీ చేస్తామని అధికారులు తెలిపారు.

నేడు సరస్వతి శిశుమందిర్‌లో యోగా

కామారెడ్డి టౌన్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఆయూష్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్‌లో ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రకృతి వైద్యాధికారి డాక్టర్ దేవయ్య గారి పర్యవేక్షణలో కామన్ యోగా ప్రొటోకాల్, యోగా గీతం, ధ్యానం, యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.

జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయే రైతుల వివరాలు సేకరించాలి



పోతంగల్‌లో రికార్డులు పరిశీలిస్తున్న బోధన్ సబ్ కలెక్టర్

కోటగిరి,జూన్19(ఆంధ్రజ్యోతి): మద్నూర్, బోధన్ 161బీబీ జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయే రైతుల వివరాలు సేకరించాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. పోతంగల్ తహసీల్దార్ కార్యాలయంలో గురువారం పలు రికార్డులను పరిశీలించారు. పోతంగల్ మండలంలోని పోతంగల్, హంగర్గ, తిర్మలాపూర్ గ్రామాల మీదుగా జాతీయ రహదారి పనులు చేపట్టే అవకాశం ఉందన్నారు. పోతంగల్ సరిహద్దు నుంచి తిర్మలాపూర్ వరకు రోడ్డు నిర్మాణంతో భూములు, ఇళ్లు ఏ మేర కోల్పోయే అవకాశం ఉందోగుర్తించి వారి వివరాలు సేకరించాలని సూచించారు. సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ధరణిలో పెండింగ్ ఫైల్స్ ఉంటే త్వరితగతిన తన దృష్టికి తీసుకువచ్చి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ గంగాధర్, సర్వేయర్లు పోశెట్టి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

కీటక జనిత వ్యాధులపై అవగాహన సదస్సు



చౌట్‌పల్లి పీహెచ్‌సీలో మాట్లాడుతున్న జిల్లా అధికారి తుకారం రాథోడ్

ఆర్మూర్ టౌన్, జూన్19 (ఆంధ్రజ్యోతి): ప్రజలు రాబోయే సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు వహించాలని మున్సిపల్ కమీషనర్ రాజు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వందరోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 1, 16 వ వార్డులలో పారిశుద్య కార్యక్రమ నిర్వహణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను వాడవద్దని, వీధి కుక్కల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, వార్డు ఆఫీసర్లు యుగేందర్, అవినాష్, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

కోటగిరి: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెల్త్ సూపర్‌వైజర్ సుజాత సూచించారు. పోతంగల్ మండలంలోని జల్లాపల్లి ఫారం, కొడిచర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చేతులను శుభ్రం కడుక్కుని భోజనం చేయాలని సూచించారు. ఇంటి పరిసరాలలో మురికి నీటి నిల్వలు లేకుండా తల్లిదండ్రులకు వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎం సుజాత, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల,(కమ్మర్‌పల్లి):మండలంలోని చౌట్‌పల్లి పీహెచ్‌సీలో గురువారం కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ హాజరై మాట్లాడుతూ వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు దోమల నియంత్రణ, మలేరియా, డెంగ్యూ నిర్మూలన అంశాలపై ప్రతీ మంగళవారం, శుక్రవారం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాలపై వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం కేజీబీవి పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, డయేరియాపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ నరసింహ స్వామి, సీహెచ్‌వో రమణ, ఆకులమారుతి, కృష్ణవేణి,స్వరూప, ఆశావర్కర్‌లు పాల్గొన్నారు.

'కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే నిండు ప్రాణాలు బలి'



ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు

ఎల్లారెడ్డి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే నిండు ప్రాణాలు బలయ్యాయని మృతుల కుటుంబసభ్యులు ఆందోళనకు దిగారు. మండలంలోని మల్లాయిపల్లి గేటు వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డుప్రమాదంలో మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నర్సింగ్‌రావు పల్లి తండాకు చెందిన పీర్య (32) మరో వ్యక్తి పీర్య (36) మృతిచెందగా మరో ముగ్గురు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన జరిగిన స్థలం వద్ద గురువారం మృతుల కుటుంబసభ్యులు బంధువులు గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణపనులు చేపడుతున్న కాంట్రాక్టర్ పనులు జరుగుతున్న ప్రదేశంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగి ఇద్దరు వ్యక్తులు మృతిచెందినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్, ఎస్సై మహేష్ సంఘటన స్థలానికి వెళ్లి ఆందోళనకారులను సముదాయించారు. వారి డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్క రించేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

'ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించండి'

రామారెడ్డి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంతో పాటు రెడ్డిపేట్, మద్దికుంట, అన్నారం, పోసానిపేట్, ఉప్పల్వాయి, గిద్ద గ్రామాల్లో, స్కూల్ తండా, జగదాంబ తండాల్లో గురువారం పర్యటించారు. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల జరిగిన ఉన్నత పరీక్షల్లో 95 శాతం విద్యార్థిని, విద్యార్థులు ఉత్తీర్ణత పొందారని పలు సలహాలు, సూచ నలు, పద్ధతులను తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో లెక్చరర్లు వెంకట్ రాజు, రమేష్, సిద్దయ్య, అశోక్ గౌడ్, తిరుపతి, నాగేశ్వర్, ప్రసాద్ పాల్గొన్నారు.

'పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి'

ఎల్లారెడ్డి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్ అన్నారు వందరోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మెప్మా సిబ్బంది ఆర్పీలతో కలిసి మున్సిపాలిటీ పరిధిలోని రెండు, మూడువార్డులలో తడి, పొడి చెత్తపై కాలనీల మహిళలకు అవగాహన కల్పించారు. అనంతరం దుకాణ సముదాయాలు పలు హోటళ్లను పరిశీలించి శుభ్రత పాటించే విధంగా చూడాలని లేనియెడల మున్సిపల్ చట్టం ప్రకారం తగుచర్యలు తప్పవని తెలిపారు. ప్లాస్టిక్ గురించి కూడా అవగాహన కల్పించారు. ఏడోవార్డులో జేసీబీతో పిచ్చిమొక్కల తొలగింపును పరిశీలించారు. ఆయనతో పాటు వార్డు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు

నిజాంసాగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను స్పోర్ట్స్‌స్కూల్‌లో నాలుగో తరగతిలో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న నలుగురు విద్యార్థులకు గురువారం నిజాంసాగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. నిజాంసాగర్ ఉమ్మడి మండలంలోని ముగ్గురు బాలికలు బాలుడు స్పోర్ట్స్ పాఠశాల ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎంఈవో సమక్షంలో విద్యార్థులకు రన్నింగ్, జంపింగ్, బరువు, కొలతలు తదితర అంశాలపై క్లీనింగ్ చేశారు. జిల్లాస్థాయిలో జరిగే ఈవెంట్స్ కూడా హాజరు కానున్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అచ్చంపేట ఫిజికల్ డైరెక్టర్ జావేద అలీ గురుకుల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రాజు, కస్తూర్బా విద్యాలయ పీఈటీ శాంతి తదితరులు ఉన్నారు.

ఘనంగా రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు



నగరంలో కేక్‌కట్ చేస్తున్న నాయకులు



ఆలూర్‌లో కేక్‌కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మాట్లాడుతున్న యువజనకాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్

నిజామాబాద్ అర్బన్, జూన్ 19(ఆంధ్రజ్యోతి):లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి తదితరులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం నుంచి వచ్చిన రాహుల్‌గాంధీ నిరంతరం దేశ అభివృద్ధి కొరకు పనిచేస్తున్నారని కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేసి ప్రజలతో మమేకం అయ్యారని అన్నారు. రాహుల్‌గాంధీ ఆశయసాధన కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ కులగణన రాహుల్‌గాంధీ సూచననే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామర్తిగోపి, నరేందర్‌గౌడ్, ధర్మాగౌడ్, ప్రమోద్, రేవతి, వినయ్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ రూరల్:మండలంలోని పత్తె పూర్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు ప్రవీణ్, పోశెట్టి, సునీల్‌రెడ్డి, శ్రీకాంత్, లవన్, భాస్కర్; సుభాష్ పాల్గొన్నారు.

ఆలూర్‌లో: ఆలూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహులగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కెర విజయ్, మాజీ ఎంపీపీ పస్కనర్సయ్య, కాంగ్రెస్ నాయకులు ఆలూర్ శ్రీనివాస్‌రెడ్డి, దేగాంశ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ కల్లెంమల్లారెడ్డి, ఆమందు సంజీవ్, బార్ల ముత్యం తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్:పట్టణంలోని పీవీఆర్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెండోర: రాహుల్‌గాంధీ ప్రజల మనిషని బీజేపీ అరాచక పాలనను ఎండగడుతూ అనునిత్యం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న ఘనత రాహుల్‌గాంధీకే దక్కుతుందని వేల్పూర్ మార్కెట్ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండోజి రవి, సోంరాజేందర్, బద్ది సాయి, మోహన్, రమేష్, మౌలానా, అశోక్, ప్రమోద్, మూర్తి, నవీన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏర్గట్ల: పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కేంద్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్య క్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సోమ దేవరెడ్డి, బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆడెం గంగాప్రసాద్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దానం గంగమోహన్, సుమన్ గౌడ్, జుంగల గణేష్, ముస్కు మోహన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటగిరి: పోతంగల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పవన్, వీరేశం, గిర్ని రాజు, చాంద్ పాషా, మన్సూర్, దత్తు, హకీం, షేరు తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్: ముప్కాల్ మండల కేంద్రంలో ఏఐసీసీ అగ్రనాయకుడు ఎంపీ రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మగ్గిడి ముత్యంరెడ్డి, వేల్పూర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ జైడి చందరవి, మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, బీసీసీ వైస్ ప్రెసిడెంట్ గడ్డం చిన్నరెడ్డి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సాగర్‌రెడ్డి, దేవగౌడ్, లక్ష్మన్, రాజేందర్; తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్:మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవిప్రకాష్, నిజామాబాద్ మార్కెట్ కమిటి డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు, మాక్లూర్ సొసైటీ చైర్మన్ అశోక్, దయాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ అగ్రనేతా రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేందర్, చౌకి వెంకటేశ్, ఇర్ఫాన్, నవీన్ రెడ్డి, గర్గుల అజయ్ పాల్గొన్నారు.

సిరికొండ:సిరికొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ సంబరాలు చేసుకు న్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రొండ్ల గోవర్ధన్,మల్లేష్,దిగంబర్, బాకారం సంతోష్, జనార్దన్, జాఫర్,గ్యామ శోభన్, రాము,గంగారెడ్డి,లియాకత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

రుద్రూరు: కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం రుద్రూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందూర్ కార్తీక్, కర్కే అశోక్, రవి కుమార్, శివ శంకర్, వడ్ల నరేష్, సాయిలక్ష్మణ్, రజాక్, శ్రీనివాస్,పుర్హాన్, ప్రవీణ్, శ్రీనివాస్, కార్తీక్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్:నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ యువజన అధ్యక్షుడు తూంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో గురువారం రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కిరణ్ అనుపాల్, జనరల్ సెక్రెటరీ ఆకాశ్‌రెడ్డి, రూరల్ ఉపాధ్యక్షుడు మోతె నవీన్‌రెడ్డి, ఎండీ ఇర్ఫాన్, సొప్పరి వినోద్, రూరల్ జనరల్ సెక్రెటరీ పురుషోత్తం, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు రాజేష్, వెంకటేష్, సతీష్‌రెడ్డి, సుమన్, వంశీ, మధు, రాము, జీవన్‌నాయక్, చౌకి వెంకటేష్, రోహిత్‌గౌడ్, తిరుపతి, పాల్గొన్నారు.

తిరుపతి వెళ్లిన కుటుంబం అదృశ్యం

రెంజల్,జూన్19(ఆంధ్రజ్యోతి): తిరుపతి దైవ దర్శనానికి వెళ్లిన భార్యభర్తలతో పాటు కూతురు కూడా ఐదు రోజులైనా ఇంటికి రాలేదు. దీంతో వారి ఆచూకీ కోసం వెతకగా ఎటువంటి సమాచారం లభించకపోవడంతో పోలీసులను బాధిత కుటుంబసభ్యులు ఆశ్రయించారని రెంజల్ ఎస్‌ఐ చంద్రమోహన్ తెలిపారు. మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన మెగావత్ మోహన్, మెగావత్ లక్ష్మి, మెగావత్ శీరిష ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఈ నెల 14వ తేదిన సాటాపూర్ గ్రామం నుంచి తిరుపతి దైవ దర్శనానికి నిజామాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ట్రైన్‌లో తిరుపతి వెళ్లారు. ఐదు రోజులైన కూడా దర్శనం చేసుకుని ఇంటికి రాకపోవడంతో వారి ఆచూకీ వెతికినా ఎంత వరకు లభించకపోవడంతో బావమరిది ఇస్లావత్ రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. వ్యక్తుల గురించి సమాచారం తెలిస్తే 8712659782, 8712659874 నెంబర్లకు సమాచారం అందించాలని ఎస్‌ఐ చంద్రమోహన్ తెలిపారు.

ఉచిత టై, బెల్టుల పంపిణీ

బాల్కొండ , జూన్19 (ఆంధ్రజ్యోతి): చిట్టాపూర్‌లో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుల బృందం తరపున గురు వారం ఉచితంగా రూ. 8వేలు గల టై, బెల్ట్‌లను విత రణ చేశారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామస్వామి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సురేష్, విజయ్, దేవరాజు, నవ్యశ్రీ పాల్గొన్నారు.

'రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి'

బోధన్‌రూరల్,జూన్19(ఆంధ్రజ్యోతి): బోధన్ ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం డీసీహెచ్‌ఎస్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు విభాగాలను ఆయన చూశారు. వర్షాకాలం ఆసుపత్రి పైకప్పులు పెచ్చులూడుతున్నాయి. వర్షాకాలంలో రోగులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రి పెచ్చులూడుతున్న విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. వైద్యులు సమన్వయంతో రోగులకు వైద్యం అందించాలన్నారు. విద్యుత్ సరఫరాను ఆయన పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాహుల్, ఆర్‌ఎంవో రహీమ్‌లతో వైద్య సిబ్బంది తదితరులున్నారు.

నల్లూర్ చెరువులో గుర్తు తెలియని శవం లభ్యం

ముప్కాల్, జూన్19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నల్లూర్ గ్రామ చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యమయిందని ముప్కాల్ ఎస్సై గురువారం రజినీకాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తుతెలియని 30-35 ఏళ్ల మధ్యగల వ్యక్తి బూడిదకలర్ ప్యాంట్, ఆకు పచ్చగల ఫుల్ షర్టు ధరించి ఉన్నారన్నారు. మృతదేహాన్ని ఆర్మూర్‌లోని మార్చురి గదిలో భద్రపరిచామన్నారు. మృతునికి సంబంధించిన వ్యక్తులు 8712659863 నెంబర్ సంప్రదించాలని ఎస్సై తెలిపారు.

వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలి

బోధన్‌రూరల్,జూన్19(ఆంధ్రజ్యోతి): వర్షకాలంలో ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను, డ్రైనేజీలను, వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పడుతున్న నేపథ్యంలో వర్షపు నీరు ఎక్కడ ఆగకుండా శానిటేషన్ సిబ్బంది వెంటవెంటనే చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే మున్సిపల్ కార్యాలయానికి తెలియజేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ డీఈ యోగేష్, ఏఈ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాషా మొయినోద్దీన్, మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డిలున్నారు.

సబ్‌సెంటర్ భవన నిర్మాణానికి భూమిపూజ

జక్రాన్‌పల్లి, జూన్19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అర్గుల్ గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్ర సబ్‌సెంటర్ భవన నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 20లక్షలతో ఆరోగ్య ఉపకేంద్ర సబ్‌సెంటర్ భవనంను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, నిజామాబాద్ రూరల్ డాక్టర్ భూపతిరెడ్డికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జిల్లా సర్పంచ్‌ల ఫోరం సంఘం అధ్యక్షుడు గోర్త రాజేందర్, పీఆర్‌ఏఈ సురేందర్‌వర్మ, ఇందిరమ్మ కమిటి సభ్యులు సురేష్, ప్రదీప్, నర్సరెడ్డి, సందీప్ పాల్గొన్నారు.

గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

ఆర్మూర్ రూరల్, జూన్19 (ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లి మండలం మునిపల్లిలోని మహాత్మజ్యోతిభాపూలే గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 23వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పరుచూరి అనూష ఒక ప్రకటనలో తెలిపారు. 2025 సంవత్సరంలో ఇంటర్మీడియట్ పాస్ అయిన విద్యార్థిణిలు డిగ్రీ స్పాట్ అడ్మిషన్లకు అర్హులన్నారు. బీఎస్సీ(ఎంపీసీ-ఎంపీసీఎస్), బీఎస్సీ (ఎంఎస్‌సీఎస్-ఎంఎస్‌డీఎస్), బీజడ్సీ, ఎంజడ్సీ, బీకాం(బీఏ-సీఏ), బీఏ (ఈపీఎహ్-ఈపీపీ) కోర్సులలో స్పాట్ అడ్మిషన్లకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. అడ్మిషన్ తీసుకోదల్చిన విద్యార్థినిలు తమ పదవతరగతి, ఇంటర్మీడిట్ మార్కుల మెమో, టీసీ, కులధృవీకరణ, ఆదాయ ధృవీకరణ పత్రాలు, 15 పాస్‌పోర్ట్ సైజ్ పోటోలు, ఆధార్‌కార్డు జిరాక్స్, ఒరిజినల్ సర్టిఫికెట్‌తో పాటు మూడు జిరాక్స్‌లు తమవెంట తీసుకొని అభ్యార్థులు నేరుగా 23వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు కళాశాలలో (ఓల్డ్ ఎస్‌ఆర్‌ఐటీ) హాజరు కావాలన్నారు. ఇతర వివరాలకు 9948192406, 9542748057, 9666352860 నెంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపల్ అనూష కోరారు.

ఎత్తొండలో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

కోటగిరి,జూన్19(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎత్తొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఏడాదికి సరిపడ నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు నోట్ బుక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేసిన శానం సాయిలు బదిలీపై వెళ్లిన తాను పని చేసిన పాఠశాలలోని పేద విద్యార్థులకు సహకరించేందుకు నోట్‌బుక్స్ ఇవ్వడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపారావు, ఉపాధ్యాయులు సుధీర్, నర్సింలు, రాధిక తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

కోటగిరి,జూన్19(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన సాయినాథ్ అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న అతని స్నేహితులు బాధితుడికి ఆర్థిక సహయం అందించేందుకు సోషల్ మీడియా ద్వారా విరాళాలు సేకరించారు. సుమారు 48వేల రూపాయలు ఆర్థిక సహయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు రమేష్, గ్రామస్థులు గోపు సాయిలు, కమలేష్, వాసు, సురేష్, సాయిలు, నవీన్, మహేందర్, దత్తుపటేల్, కిరణ్, విజయ్, నగేష్, శ్రీనివాస్ తదితరులున్నారు.

తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలి

నవీపేట,జూన్19(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని డీపీవో కే.శ్రీనివాస్ కోరారు. గురువారం మండలంలోని అభంగపట్నం, నవీపేటలో కంపోస్టు షెడ్డు, నర్సరీలను పరిశీలించారు. సేకరించిన పొడి చెత్తను విక్రయించి గ్రామ పంచాయతీ ఖాతాలలో జమ చేయాలని అలాగే తడి చెత్తను కంపోస్టు ఎరువుగా తయారు చేసుకుని మొక్కలకు వినియోగించాలని కోరారు. వన మహోత్సవంలో భాగంగా దానిమ్మ, నిమ్మ, కరివేపాకు వంటి మొక్కలను గ్రామాలలో పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగనాథ్, ఎంపీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు ప్రియాంక, రవీందర్ నాయక్ ఉన్నారు.

బంజారా సేవాసమితి కార్యవర్గం ఎన్నిక

బోధన్‌రూరల్,జూన్19(ఆంధ్రజ్యోతి): బంజారా సేవా సమితి నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోధన్ పట్టణ, మండల నూతన కమిటీలను బెల్లాల్ తండాలోని సేవాలాల్ మహరాజ్ ఆలయంలో ఆలిండియా బంజారా సేవ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా క్రాటోత్ మున్నీ నాయక్, తండాల నాయక్ కార్‌బారిన ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీలను ఎన్నుకోవడం జరిగిందని ఆయన వివరించారు. పట్టణ అధ్యక్షులుగా దేగావత్ ధూప్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగా జాదవ్ ప్రవీణ్ నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎలక్షన్ ఆఫీసర్ మున్నీ నాయక్ వివరించారు. బోధన్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నూనవత్ విశ్వనాథ్ నాయక్, ఇస్లావత్ శ్రీను నాయక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

రెవెన్యూ సదస్సులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



నవీపేటలో సెల్‌ఫోన్ వెలుతురులో రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

నవీపేట,జూన్19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన రెవెన్యూ సదస్సును గురువారం అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పలువురు రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఇదే సమయంలో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో సెల్‌ఫోన్‌ల వెలుతురులోనే ఆయన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట రమణ, నాయబ్ తహసీల్దార్ రంజిత్ కుమార్, మండల రెవెన్యూ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: కోటగిరి, పోతంగల్ మండలాల్లోని రైతు వేదికల్లో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆయా గ్రామాలలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ గంగాధర్, ఉప తహసీల్దార్ మధు తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ



జక్రాన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలిస్తున్న నిజామాబాద్ ఏసీపీ

జక్రాన్‌పల్లి, జూన్19 (ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌ను గురువారం నిజామాబాద్ ఏసీపీ రాజావెంకటరెడ్డి తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పనితీరుపై పోలీస్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రిసెప్షన్, కంప్యూటర్ సిబ్బంది పనితీరును పరిశీలించారు. 5ఎస్ విధానం అమలుపై సమీక్ష జరిపారు. పోలీస్‌ల వాహనాల పార్కింగ్, రోడ్డు ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మార్గనిర్దేశం చేశారు. గంజాయి నిర్మూలన కోసం చర్యలు చేపట్టారు. గేమింగ్‌యాప్ మోసాలపై, సైబార్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ఉన్న పోలీస్ సిబ్బంది సమస్యలను పరిష్కారం కోసం సూచనలు చేశారు. ఆయన వెంట డిచ్‌పల్లి సీఐ వినోద్, జక్రాన్‌పల్లి ఎస్సై ఎండి మాలిక్‌రహ్మాన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

యథేచ్ఛగా అక్రమ మొరం రవాణా

● రాత్రి అయితే రాజమార్గం



రాత్రి వేళలో మొరం తరలిస్తున్న దృశ్యం

రెంజల్,జూన్19(ఆంధ్రజ్యోతి): రాత్రి అయితే చాలు రాజమార్గం అన్న చందంగా మొరం అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. అధికారుల కళ్లు గప్పి రాత్రి వేళల్లో మొరం అక్రమ రవాణాను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు చేడుతుండడంతో అదే అలుసుగా చేసుకున్న మొరం వ్యాపారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొరం కచ్చితంగా అవసరం అవుతుందని ఎటువంటి పర్మిషన్‌లు లేకుండా గుట్టు చప్పుడు కాకుండా మొరం దందాను కొనసాగిస్తున్నారు. రెంజల్ మీదుగా ఎడపల్లి మండలం జానకంపేట, రెంజల్ మండలం సాటాపూర్, నీలా, కందకుర్తి గ్రామాలకు టిప్పర్‌లలో రాత్రివేళలో మొరం రవాణాను కొనసాగిస్తున్నారు. ఉదయం వేళలో పర్మిషన్‌లు ఉంటే రాత్రి వేళలో అధికారుల కళ్లు గప్పి అక్రమ రవాణాను కొనసాగిస్తున్నారు. అక్రమ మొరం రవాణాను అరికట్టాల్సిన అధికారులు రాత్రి వేళలో పటిష్టమైన నిఘాతో పాటు బందోబస్తు ఏర్పాటు చేస్తే అక్రమ రవాణాను అరికట్టాల్సి వస్తుందని మండల ప్రజలు వాపోతున్నారు. రాత్రి వేళలో అధిక స్పీడ్‌తో వాహనాలు రోడ్లపైన వెళ్లడంతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని సంబంధిత శాఖ అధికారులు మొరం రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రెంజల్‌లో ఇసుక ట్రాక్టర్ల సీజ్



సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

రెంజల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేశారు. నెంబర్ ప్లేట్‌లు లేకుండా రవాణా చేస్తుండడాన్ని ఆంధ్రజ్యోతిలో సీపీ ఆదేశాలు బేఖాతర్ అనే కథనాన్ని ప్రచురించింది. గురువారం నెంబర్‌ప్లేట్‌లు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్లను అరికట్టేందుకు ఆంధ్రజ్యోతి ప్రచురించిన కథనంలో నిజమైన లబ్ధిదారుడికి ఇసుక అందుతుండడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

బోధన్ పట్టణంలో నేడు నీటి సరఫరాలో అంతరాయం

బోధన్‌రూరల్,జూన్19(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలో శుక్రవారం ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని బోధన్ మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ తెలిపారు. శుక్రవారం తాగునీటి నల్లాలు రావని పత్రిక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మత్తులు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా తాగునీటికి అంతరాయం ఏర్పడనుందని ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

ఆరోగ్య ఉపకేంద్రానికి కుర్చీల వితరణ

ఆర్మూర్ టౌన్, జూన్19 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోని ఆరోగ్య ఉపకేంద్రానికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుర్చీలను గురు వారం వితరణ చేశారు. ఆరోగ్య ఉపకేంద్రానికి వచ్చే గర్భిణీలు, బాలింతలకు సరిపడ కుర్చీలు లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న రోటరీ క్లబ్ అధ్యక్షుడు రజనీష్‌కిరణ్ ఐదు కుర్చీలను వితరణ చేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ సెక్రటరీ దాస ఆనంద్, పుష్కర్‌రావు, లక్ష్మీనారాయణ, ఆరోగ్యకేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండల బీజేవైఎం అధ్యక్షునిగా విక్రం

జక్రాన్‌పల్లి, జూన్19 (ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లి మండల బీజేవైఎం అధ్యక్షుడిగా లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన విక్రంను గురువారం ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్య క్షుడు కన్నెపల్లి ప్రసాద్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సంజీవ్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు వంశీగౌడ్, బీజేపీ నాయకులు శ్రీనివాస్ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



రోడ్డుపైన నిలిపిన వాహనాలు

బస్ షెల్టర్ లేక ప్రయాణికులకు ఇబ్బంది

● నిలువ, నీడ లేక రోడ్డుపైనే ప్రయాణికులు

మోస్రా, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): మోస్రా, చందూర్ నూతన మండలాలు ఏర్పడిన అనంతరం నిజామాబాద్, బాన్సువాడ నాలుగు లైన్ల ప్రధాన రహదారి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. ఇంతవరకు బాగే ఉంది. కానీ, నిజామాబాద్ వైపు వెళ్లే ప్రయాణికులకు బస్ షెల్టర్ ఏర్పాటు చేయగా బాన్సువాడ వెళ్లే వారికి బస్ షెల్టర్ లేదు. కాగా మూత్రాశయాలు వంటి సదుపాయాలు లేవు. ఇదిలా ఉండగా రోడ్డుకు సరిహద్దుగా బోర్డర్ లైన్ వేసిన రోడ్డు పక్కనే ఉన్న కొన్ని దుకాణాలు, హోటళ్లు ఉండటంతో అక్కడికి వచ్చే వాహనదారులు రోడ్డుపైన వాహనాలు నిలపడంతో ప్రయాణికులు బస్ రాక కోసం ఎదురు చూస్తున్న వారు రోడ్డుపైన నిలపడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిలువ, నీడ లేకుండా కూర్చోడానికి కనీసం బెంచీలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. అదే విధంగా సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకుని రోడ్డుపై దుకాణాలకు, హోటళ్లకు సంబంధిత వాహనాలు నిబంధనల ప్రకారం పార్కింగ్ చేసుకునే విధంగా చూడాలని గ్రామస్థులు, ప్రయాణికులు కోరుతున్నారు. గ్రామస్థులు చెబుతున్న వివరాల ప్రకారం హోటల్‌లో చాయ్, టిఫిన్, భోజనం వంటి పలు రకాల ఆహార పదార్థాలు ఉండటం వలన గిరాకీ రూపంలో వాహనాలు అధిక సంఖ్యలో వస్తూ ఉంటాయి. ఈ వాహనాలు రోడ్డు రవాణా నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టరీతినా రోడ్డుపైన వాహనాలు నిలపడంతో బస్ కోసం నిలపడేందుకు మహిళలకు, చిన్న పిల్లలకు ఇబ్బందిగా మారింది. అదే విధంగా పెద్ద వాహనాల్లో వచ్చే గిరాకీ వాహనాలు రోడ్డుపైనే నిలపడతాయి. ఇలాంటి సందర్భాల్లో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నందున సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



వర్షంలో బస్టాండ్ లేక రోడ్డుపైనే ప్రయాణికులు

కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు



బినోలలో కాల భైరవ స్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

నవీపేట, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): బినోలలోని కాలభైరవ స్వామికి గురువారం పూజలు నిర్వహించారు. అష్టమి రోజు కావడంతో ఆలయంలో ప్రత్యేక పూజలు, యజ్ఞం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

'ఆంధ్రజ్యోతి' ఫోకస్



నాగమడుగు వద్ద ఇరు పక్కల ముళ్ల పొదలు పెరిగిన దృశ్యం



నిజాంసాగర్ ఘాట్ రోడ్డుకు రైలింగ్ దృశ్యం

ప్రమాదపు ఘంటికలు..
ఆ వీఐపీ రహదారులు!

● నాగమడుగు నుంచి మాసంపల్లి క్రాసింగ్ వరకు ఏపుగా పెరిగిన ముళ్ల పొదలు ● సిబ్బంది ఉన్నా.. ఫలితం శూన్యం
● పట్టించుకోని పాలకులు, అధికారులు ● ప్రాజెక్టు ఘాటు రోడ్డు రైలింగ్ పైప్‌లు దొంగల పాలు
● ఇదీ నిజాంసాగర్ ప్రాజెక్టు రహదారి తీరు

నిజాంసాగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ ప్రాజెక్టు వీఐపీ రహదారి ప్రమాదం ఘటికలు మారాయి. రహదారి వెంటనే వెళ్లాలంటే వాహనదారులు ప్రాణాలను చేతిలో పెట్టుకొని ఈ రహదారి వెళ్లాల్సి వస్తున్నప్పటికీ నీటి పారుదల శాఖ అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ రహదారి నిర్మాణం నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణ దశలోనే నిజాంసాగర్ గ్రామం నుంచి సంగారెడ్డి జిల్లా మాసనపల్లి ఎక్స్ రోడ్ వరకు దాదాపు పది కిలోమీటర్ల రహదారిని నిర్మాణం చేశారు. కాలక్రమమైన ఇటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా రహదారులు ప్రమాదము ఘటికలుగా మారిన రహదారిని మరమ్మతులు చేద్దామని కనీస ఆలోచన కూడా అధికారులకు లేకపోవడం పట్ల సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు పరిసరాల ప్రాంతాల్లోని రహదారులైన నిజాంసాగర్ నుంచి మాసంపల్లి ఎక్స్ రోడ్ వరకు సుల్తాన్‌నగర్ నుంచి గుల్గస్తి బంగ్లా వరకు ఎల్లారెడ్డి నాందేడ్ రహదారి నుంచి జలవిద్యుత్ కేంద్రం వరకు రహదారుల నిర్మాణం అప్పట్లో చేసి జాతికి అంకితం చేశారు. దాదాపు 90 ఏళ్ల గడుస్తున్నా ఈ రహదారుల నిర్మాణం నిర్వహణ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారిన పాలకులు, అధికారులు మారుతున్న ససేమిరా అనడం విశేషం. నిజాంసాగర్ చేప విత్తన కేంద్రం నుంచి నిజాంసాగర్ 16 వరద గేట్ల వరకు అప్పట్లో ఘాట్ రోడ్డు కూడా నిర్మాణం చేసి ప్రమాదాలు జరగకుండా కుడి ఏడవ పక్కన రైలింగ్ నిర్మాణం చేశారు. కాలక్రమేణా నీటిపారుదల శాఖ అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ఘాట్ రోడ్డుకు ఉన్న రైలింగ్ దొంగల పాలయ్యాయి. ఘాట్ రోడ్డుపై నుంచి వెళ్లాలంటే వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. గోల్ బంగ్లా నుంచి మాసంపల్లి ఎక్స్ రోడ్ వరకు ఉన్న రహదారి ఇరు వైపులా ముళ్ల పొదలు ఏపుగ పెరిగి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తు న్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిజాంసాగర్ మండల కేంద్రం నుండి నాగమడుగు ఇరుపక్కల ముండ్ల పొదలు ఉన్న తొలగించలేకపోతున్నారు. ఈ రహదారి వెంట ఎదురెదురుగా వచ్చే వాహనాలు ప్రమాదాలకు చోటు చే సుకుంటూనే ఉన్నాయి. సుల్తాన్ నగర్ నుంచి గుల్గస్తి వరకు రహదారి ఇరుకుగా మారింది. ఏ రహదారి వెంటనే నిజాంసాగర్ ప్రాజెక్టును తిలకించేందుకు ఉభయ జిల్లా నుంచి పర్యటకులు వస్తూ ఉండడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు సిబ్బంది ఉన్న రహదారుల వెంట ఉన్న ముళ్ల పొదలు తొలగించలేక పోతున్నా నాందేడ్ - ఎల్లారెడ్డి రహదారి నుంచి జల విద్యుత్ కేంద్రానికి జలవిద్యుత్ కేంద్రానికి వెళ్లే రహదారి అసన్పల్లి మీదుగా ఉన్నప్పటికీ ఈ రహదారి ఇరుకుగా మారి ముళ్ల పొదలు ఉన్న గ్రామపంచాయతీ అధికారులు, ఇరిగేషన్ అధికారులు తొలగించేం దుకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విశేషం. నిజాంసాగర్ మాసంపల్లి ఎక్స్ రోడ్ సుల్తాన్ నగర్, గుల్‌గస్తీ బంగ్లా, ఎల్లారెడ్డి, నాందేడ్ రహదారి నుంచి నిజాంసాగర్ సాగు గేట్ల వరకు వెళ్లే రహదారిని గ్రామ పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు చేపట్టా ల్సిన అవసరం ఎంతైనా ఉంది.



జల విద్యుత్ కేంద్రానికి వెళ్లే రహదారి ఇరుకుగా ఉన్నది ఇలా..



విఘ్నేశ్వరం గుడి వద్ద క్రాసింగ్‌లో ప్రమాదకరంగా ఉన్న దృశ్యం



గోల్ బంగ్లా సమీపంలో రహదారి కోతకు గురైన దృశ్యం

త్వరలో డిచ్‌పల్లి ఠాణాను సందర్శించనున్న ఐజీ



ఐజీ రాక కోసం సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఠాణా

● భారీ ఏర్పాట్లు చేస్తున్న పోలీసులు
● స్టేషన్ హౌజ్ తో పాటు సర్కిల్ కార్యాలయం ముస్తాబు

డిచ్‌పల్లి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోనే ఆదర్శ ఠాణాగా పేరు గడించాలనే ఉద్దేశంతో త్వరలో ఠాణాను ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సందర్శించున్న నేపథ్యంలో సీఐ కార్యాలయంతో పాటు ఠాణాను సర్వాంగ సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. కొన్నేళ్లుగా పట్టుబడిన, తగలబడిన వాహనాలను క్రమ పద్ధతిలో ఠాణా వెనుకల ఏర్పాటు చేశారు. సీఐ, ఎస్సై కార్యాలయాలను రంగుతో ముస్తాబు చేస్తున్నారు. అంతే గాకుండా పచ్చని చెట్లు పెంపు చేస్తున్నారు. సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నమని ఠాణాకు వచ్చే ఫిర్యాదు దారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నమని సీఐ వినోద్ రెడ్డి తెలిపారు. పోలీసులు ప్రజల్లో ఒక భాగమని చట్టం చేతుల్లోకి తీసుకుంటే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు.



ముస్తాబైన సీఐ కార్యాలయం

నిరుపయోగంగా తమ్మలకుంట చెరువు

బిచ్కుంద, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని నిలిచి పోయిన మినీ స్టేడియం వద్ద గల తమ్మ లకుంట చెరువుకు నిర్మాణమైన తూం ఎందుకు పనికి రాకుండా నిరుపయోగంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వహాయంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువు కట్టల మరమ్మతు తూముల మరమ్మతులు కొత్తవి అమర్చడం జరిగిందని తెలిపారు. వర్షాకాలంలో కురిసిన వానలకు నీరు వచ్చి చేరి తమ్మల కుంట చెరువు నిండుకుండా కనిపించిన తూం ద్వారా చెరువు ఆయకట్టు కిందనున్న పోలాలకు నీరు పారకం లేని పరిస్థితులు ఉన్నాయి. విషయాన్ని తమ్మల కుంట చెరువు కింద పోలాలు ఉన్న రైతులందరూ ఈ విషయాన్ని అధికారులకు తెలియజేసిన ఇలాంటి ఫలితం ఉండడం లేదని దీంతో పోలాలన్ని సాగుచేయలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తమ్మల కుంట చెరువులోని రైతులకు ఉపయోగకరంగా అయ్యేవిధంగా చర్యలు చేపట్టి భూముల సాగునీరు అందించే విధంగా చూడాలని రైతులు కోరుతున్నారు.



నిరుపయోగంగా తమ్మలకుంట చెరువు

● అధికారులు సత్వర చర్యలు చేపట్టాలి
- సంజీవ్‌రెడ్డి, రైతు



తమ్ముల కుంట చెరువుకు నిర్మాణం చేపట్టిన తూం ఎత్తుగా ఉండడం వల్ల చెరువులో నీరు ఉన్న తూము ద్వారా బయటికి వచ్చే పరిస్థితులు లేనందున చెరువు ఉన్న నిరుపయోగంగా మారింది. అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని కోరుతున్నాను.

'ఆంధ్రజ్యోతి' పరిశీలన



పద్మాజీవాడలో నిర్మాణం చేపడుతున్న దృశ్యం



తొలకరి వర్షానికి ఫాం పాండ్‌లోకి నీరు చేరిన దృశ్యం



సదాశివనగర్ మండలంలో చేపడుతున్న చెక్‌డ్యాం

భూగర్భ జలాల అభివృద్ధికి నీటి కుంటల నిర్మాణమే ఏకైక మార్గం

● ఒక్కో ఫాంపాండ్‌లో 12 లక్షల లీటర్ల నీటి విలువ సామర్థ్యం ● సదాశివనగర్ మండలంలో యుద్ధప్రాతిపదికన నిర్మాణం చేప డుతున్న ఫాం పాండ్, ఇంకుడు గుంతలు
● ఫాం పాండ్ నిర్మాణంలో జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తున్న సదాశివనగర్ మండలం

సదాశివనగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): వర్షాధార వ్యవసాయ ప్రాంతాల్లో ఫాంపాండ్, ఇంకుడు గుంతల నిర్మాణమే రైతులకు శ్రీరామ రక్ష. ప్రాజెక్టులు లేకపోవడం, వర్షానికి వచ్చిన నీటిని నిల్వ చేయకపోవడంతో భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటిపోతూ వర్షాధార వ్యవసాయ ప్రాంతాలకు ముప్పు వాటిల్లుతున్న సందర్భంలో ప్రభుత్వం జాతీమ ఉపాధిహమీ పథకం ద్వారా చేపడుతున్న ఫాంపాండ్, ఇంకుడు గుంతల ని ర్మాణాల ద్వారా నీటిని నిల్వ చేసుకుంటే భూగర్భ జలాలు అభివృద్ధి చెం ది వ్యవసాయ పంటలకు అనుకూలంగా మారుతుందని పలువురు భూ గర్భ జలాల అధికారుల అభిప్రాయం. సదాశివనగర్ మండలంలో నీటి నిల్వల కోసం పెద్దఎత్తున ఫాంపాండ్‌లు, ఇంకుడుగుంతల నిర్మాణమే ఏకైక లక్ష్యంగా అధికార యంత్రాంగం ప్రత్యేక కృషి చేయడం హర్షించ దగిన విషయం.

ఇంకుడు గుంతలలో పలు రకాలు..

నీటి నిల్వ కోసం మండలంలో ఏడు మార్గాల ద్వారా వివిధ రకాల ఇంకుడు గుంతలు ఏర్పాటవుతున్నాయి. ఫాంపాండ్. కమ్యూనిటీ ఇంకుడు గుంత, డ్రైనేజీ ఇంకుడు గుంత, రాతి కట్టడాల చెక్‌డ్యాంలు, కమ్యూనిటీ ల్యాండ్స్ అటవీ ప్రాంతాలలో ఏర్పాటు చేస్తున్న భారీ నీటి నిల్వ కుంటలు...

మండలంలో నిర్మించే కుంటల లక్ష్యం.. ప్రస్తుతం కొనసాగుతున్న పనులు

సదాశివనగర్ మండలంలో 51 ఫాంపాండ్స్ నిర్మాణం లక్ష్యం కాగా వివిధ గ్రామాల్లో ఇప్పటివరకు 28 నిర్మాణాలు పూర్తి అయ్యాయి. కమ్యూనిటీ ఇంకుడు గుంతలు 11లక్ష్యం కాగా ఇప్పటికే ఆరు ఇంకుడు గుంతల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణ లక్ష్యం 15 కాగా 10ప్రారంభ దశలో ఉన్నాయి. ఊరు చివరన డ్రైనేజీ నీటిని భూగర్భ జలాలుగా మలిచేందుకు గ్రామానికి మూడు చొప్పున లక్ష్యంగా చేసుకుని పనులు ప్రారంభించడం జరిగింది. రాతి కట్టడాల చెక్‌డ్యాంలు 40లక్ష్యం కాగా ఇప్పటికే 20 పూర్తి అయ్యాయి. కమ్యూనిటీ ల్యాండ్ అటవీ ప్రాంతాలలో 20లక్షల లీటర్లనీటి సామర్థం గల ఫాంపాండ్‌లు రెండు కాగా సదాశివనగర్ అటవీప్రాంతంలో ఒకటి నిర్మాణం సాగుతుంది.

గుంతల ప్రాముఖ్యత వాటి నిల్వ సామర్థ్యం

మండలంలో చేపడుతున్న ఫాంపాండ్ 20.20 మీటర్ల విస్తీర్ణంతో మూడు మీటర్ల లోతుతో ఏర్పాటు చేయడం ద్వారా రూ.4లక్షల వ్యయం జరగగా సంవత్సరానికి 12లక్షల లీటర్ల సామర్థం జరిగి భూగర్భ జలం పెరుగుతుంది. అటవీ ప్రాంతంలో నిర్మించే భారీ నీటికుంటల ద్వారా ఒక వర్షానికి సుమారు 40లక్షల లీటర్ల నీరు నిల్వ జరగగా వర్షాకాలంలో 6,7సార్లు నీటి నిల్వలతో వేటకోట్ల లీటర్ల నీరు భూమిలోకి ఇంకుతుందని భూగర్భ జలశాఖ అధికారుల అంచనా.

లక్ష్యం నెరవేరితే భూగర్భ జలాల కొరత లేనట్టే

మండల అధికారులు ఉపాధి హామీ పథకం ద్వారా ఎంచుకున్న లక్ష్యంతో అన్నిగ్రామాల్లో పనులు పూర్తి అయితే భూగర్భజలాలు వాటంతంట అవే భారీగా పెరిగి రైతులకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందని పలువురు నైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా రైతుల కోసం బోరుబావుల రీచార్జ్ కోసం ప్రత్యేక ఇంకుడు గుంతలు చేపట్టడంతో పైభాగం నుంచి వచ్చే వరద నీరుతో బోరుబావుల చుట్టూ ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతల ద్వారా భారీగా వరద నీరు భూమిలోకి ఇంకిపోయి వర్షాలు లేకపోయినప్పటికీ మూడు, నాలుగు నెలల ఒక పంట కాలానికి సరిపడా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఇంకుడుగుంతల నిర్మాణాల కోసం రైతులు ముందుకు రావాలి
- సంతోష్ కుమార్, ఎంపీడీవో, సదాశివనగర్



భూగర్భ జలాల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన ఫాంపాండ్ ఇంకుడు గుంతల నిర్మాణాల కోసం రైతులు ముందుకు రావాలి. ఒక్కో ఫాంపాండ్ ద్వారా 1200 మంది ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగి భూగర్భ జలాలు పెరుగుతాయి. ప్రత్యేకంగా రైతులు బోరు బావుల వద్ద రీచార్జ్ ఇంకుడు గుంతల ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలి. లక్ష్యం నెరవేరడానికి ఉపాధి హామీ ఏపీవో, టీఏలు, ఎఫ్ఏలతో క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయిస్తున్నాం. ప్రతీ రైతు ఫాంపాండ్ ఇంకుడు గుంతల ఏర్పాటుకు ముందుకు వస్తే లక్ష్యంగా పూర్తిగా నెరవేరుతుంది.



ప్రిన్సిపాల్‌కు పూర్తిచేసిన గ్రంథాన్ని అందజేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో వృద్ధాశ్రమాల స్థితిగతులపై అధ్యయనం

భిక్కనూరు, జూన్ 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీ సౌత్‌క్యాంపస్ స్కాలర్ డాక్టర్ సంతోష్‌గౌడ్ తెలంగాణ రాష్ట్రంలో వృద్ధాశ్రమాల ప్రస్తుత స్థితి గతులు అధ్యాయనం అనే అంశంపై సామాజిక సేవాశాస్త్రంలో ప్రొఫెసర్ పి.విష్ణుదేవ్ పర్యవేక్షణలో (పోస్ట్ డాక్టరేల్ ఫెలో) పీడీఎఫ్ పూర్తిచేసి ప్రిన్సిపాల్ సుధాకర్‌గౌడ్‌కు గురువారం గ్రంథాన్ని అందజే శారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డాక్టర్ సంతోష్‌గౌడ్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు యాలాద్రి, కనకయ్య, నారాయణ గుప్తా, నర్సయ్య పాల్గొన్నారు.

భూ భారతిని రైతులు సక్రమంగా వినియోగించుకోవాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

రామారెడ్డి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూ భారతి కార్యక్రమాల ద్వారా రైతులు, ప్రజలు భూ సమస్యలను పరిష్కరించుకోవాలని రామారెడ్డి తహసీల్దార్ ఉమలత పేర్కొన్నారు. రామారెడ్డి మండలం మోషంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద భూభారతి సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ప్రతిష్ఠాత్మకంగా భూభారతి సర్వే ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కిష్టయ్య, రెవెన్యూ ఇన్‌స్పె క్టర్ రవి కాంత్, సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్, మండల కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు సామల శీలాసాగర్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధిహామీ పథకం ఫీల్డ్‌అసిస్టెంట్, నాయకులు రాజాగౌడ్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు భూభారతి రెవెన్యూ సదస్సులను సద్విని యోగం చేసుకోవాలని తహసీల్దార్ సువర్ణ అన్నారు. గురువారం మండలంలోని దుర్కి గ్రామంలో రెవెన్యూ అధికారులు రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సువర్ణ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ బావయ్య, గిర్ధావర్ వెంకటస్వామి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి



నీటిగుంతల నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

భిక్కనూరు, జూన్ 19(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల తెలంగాణ యూనివర్సిటీసౌత్‌క్యాంపస్‌లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న వన మహోత్సవంలో బాగంగా పెద్దఎత్తున మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణా ళికలు సిద్ధం చేయాలని డీఆర్‌డీవో సురేందర్ ఆదేశించారు. గురువారం సౌత్‌క్యాంపస్‌లో ఉపాధిహామీలో బాగంగా నీటి గుంతలు, రూప్‌టాప్‌ల నిర్మాణ పనులను డీఆర్‌డీవో ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీవో రాధిక, టీఏ తిరుపతి, లక్ష్మీనారాయణ, సిబ్బంది మోహన్‌బాబు, యాలాద్రి, ప్రతిజ్ఞ, నారాయణ పాల్గొన్నారు.

పాస్టర్ శ్యాముల్‌రాజుపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డిటౌన్, జూన్ 19(ఆంధ్రజ్యోతి):మహిళలను కించపరిచేలా మాట్లాడిన పాస్టర్ శ్యాముల్‌రాజుపై చర్యలు తీసుకోవాలని గుడిమెట్ పీఠాధిపతి శ్రీ సద్గురు మహాదేవ్ మహారాజ్ స్వామి అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిలకలూరి పేటలో పాస్టర్ శ్యాముల్‌రాజు అలా మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసేవారిపైనే చర్యలు తీసుకోవాలన్నారు.

పదోతరగతి టాపర్‌కు నగదు పురస్కారం అందజేత

దోమకొండ, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 2024-25 సంవత్సరానికి గాను పదోతరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి రాహుల్‌కు గురువారం గ్రామానికి చెందిన కంది రవి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రూ.5,116లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాహుల్‌ను సన్మానించి నగదును ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముున్ముందు బాగాచదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాహుల్‌కు సూచించారు. చదువుపరంగా ఎల్లప్పుడూ అండగా ఉంటానన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాధాలక్ష్మీ, ఉపాధ్యాయులు బాపురెడ్డి, బాలకిషన్, నిర్మల, తపస్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు శర్మ పాల్గొన్నారు.

సర్జరీని విజయవంతంగా నిర్వహించాం

కామారెడ్డిటౌన్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): యశోద ఆసుపత్రిలో కాంప్లెక్స్ వాస్కులర్ సర్జరీని విజయవంతంగా నిర్వహించామని వాస్కులర్ సర్జన్ ప్రభాకర్ తెలిపారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓ వ్యక్తికి కుడికాలు వేలుకి గాయం కావడంతో కాలువాపు, పాదాల్లో పుండుతో బాధపడుతూ ఆసుపత్రిలో జాయిన్ అయ్యాడని తెలిపారు. అతనిని పరీక్షించగా పెరిపెరల్ అర్థరి డిసిజ్ ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. దీంతో ఎడమ సాధారణ ఇలియాక్ ధమని స్టెంటింగ్, సాధారణ తొడ ధమని, ఉపరితల తోడ ధమని ఫిమోరల్ అర్థరి పూర్వ టీబీయల్ ఆర్టరీ యాంజియోప్లాస్టి వంటి చికిత్సలను ఎటువంటి అడ్డంకుటు లేకుండా విజయవంతంగా పూర్తిచేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

రామారెడ్డి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం శ్రీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ గర్భగుడిలో పురోహితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అభిషేకాలు, సింధూర, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక క్యూలైన్ ద్వారా ఆలయ దర్శనాన్ని కల్పిస్తూ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం భక్తి పాటలతో పాటలు నిర్వహించారు.

రైతు భరోసా రైతులకు పంపిణీ

రామారెడ్డి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా ద్వారా రైతులకు పంటలకు డబ్బులు పంపిణీ చేస్తున్నట్లు రామారెడ్డి మండల వ్యవసాయ అధికారి భాను శ్రీ పేర్కొన్నారు. రైతు వేదిక కార్యక్రమంలో గురువారం ఆమె మాట్లాడారు. రామారెడ్డి మండలంలో 11,692 రైతులకు గాను 10,163 రైతులకు రైతు భరోసా పథకం మంజూరైనట్లు తె లిపారు. సమావేశంలో అధికారులు శ్రీనివాస్, రాకేష్, పాల్గొన్నారు.

మోడీ పాలనలోనే దేశం అభివృద్ధి

లింగంపేట, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : ప్రధానిగా మోడీ 11సంవత్సరాల పాలనతోనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు. ఆయన గురువారం లింగంపేట మండలంలోని మోతె గ్రామంలో మోడీ పాలనపై వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు క్రాంతికుమార్, వడ్ల రాంచందర్ ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో కేంద్ర ప్రభుత్వ వాటా

● కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

భిక్కనూరు, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి అభివృద్ధి పనిలో కేంద్ర ప్రభుత్వ వాటా ఉందని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం భిక్కనూరు మండలంలోని జంగంపల్లి, అంతంపల్లి, లక్ష్మీదేవునిపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటుగా మండలంలోని జంగంపల్లివాసవీ గార్డెన్‌లో వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాటాడుతూ 11 సంవత్సరాలుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోని నాయకుడు ప్రధాని మోదీ అని కొనియాడారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గంలో బీజేపీ తిరుగులేని మెజార్టీ సాధించిందని, అదే స్ఫూర్తితో త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలన్నారు. కామారెడ్డి నియోజక అభివృద్దే లక్ష్యంగా తాను ముందుకు సాగుతున్నానని



జంగంపల్లి గ్రామంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

తెలిపారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరుణతార, మండల అధ్యక్షుడు రమేష్, ఆయాగ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి

భిక్కనూరు, జూన్ 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగంపల్లి గ్రామంలో గల మల్లుస్వ రాజ్యం కాలనీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ సునీతకు కాలనీవాసులు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మక్క మాట్లాడుతూ మల్లుస్వరాజ్యం కాలనీలో విద్యుత్, నీటిసౌకర్యం కల్పించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసిన స్థానిక అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు, ప్రతినిధులు నర్సవ్వ, బాబు, మల్లవ్వ, ఎల్లవ్వ, లక్ష్మీ, రేణుక పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలి

భిక్కనూరు, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): మండల ప్రజలు ఆర్టీసీ బస్సుసౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని భిక్కనూరు గ్రామానికి చెందిన సమాచారహక్కు చట్టం జిల్లా ప్రతినిధి గంగల రవీందర్ కోరారు. గురువారం తన సొంత ఖర్చులతో అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్‌కు రంగులు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భిక్కనూరు గ్రామంలోనికి బస్సులు సరిగ్గావచ్చేవి కావని, ఆర్టీసీ అధికారుల చుట్టూ తిరగడంతో ప్రస్తుతం ఎక్స్‌ప్రెస్, ఆర్డీనరీ బస్సులు లోపలికి వస్తున్నాయని అన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



కిష్టాపూర్‌లో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

బీర్కూర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. కిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రసన్న లత ఉపాధ్యాయుల సహకారంతో రూ.10 వేల విలువైన నోటు పుస్తకాలను కొనుగోలు చేశారు. ఇదిలా ఉండగా మండల విద్యాధికారి వెంకన్న చేతుల మీదుగా 102 మంది విద్యార్థులకు 500ల నోటు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో బీర్కూర్ కాంప్లెక్స్ సెక్రటరీ చంద్రశేఖర్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యాయులు గణేష్ , బాలరాజు , శ్రీధర్, గంగాధర్, హాజీ, వెంకటేశం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : ఈనెల 12 నుంచి జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమయ్యాయి. పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసే చిన్నారులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, రెండుజతల దుస్తులు పంపిణీ చేస్తుంది. ఇప్పటికే ప్రభుత్వం పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలతో పాటు జతదుస్తులు పంపిణీ చేసింది. రానున్నరోజుల్లో రెండోవిడత కింద విద్యార్థులకు దుస్తులు అందజేస్తామని ఐకేపీ అధికారులు తెలిపారు. మండలంలోని పోచారంలో గురువారం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్త రేణుక మాట్లాడుతూ పాఠశాలకు కొత్తగా చిన్నారులు విద్యాభ్యాసం కోసం వస్తున్నారని, అటువంటి వారికి తమ పాఠశాల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం చేయించామని తెలిపారు. 20 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించామని తెలిపారు.

నాగిరెడ్డిపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు గురువారం ఉచిత పాఠ్యపుస్తకాలను ఎంపీడీవో ప్రభాకర్ చారి పంపిణీ చేశారు. ఇంటర్ మొదటిసంవత్సరం విద్యార్థుల కోసం 65 సెట్‌లు ఉచిత పాఠ్యపుస్తకాలు రాగా వాటిని మొదటి సంవత్సరం విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి రాజశేఖర్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ గోపాల్‌పేట్ ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రాంరెడ్డి, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

మద్నూర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్‌చేసి వేడు కలు జరుపుకున్నారు. గురువారం మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్ స్వామి ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రామ్‌పటేల్, సింగిల్ విండోచైర్మన్ శ్రీనివాస్ పటేల్, మాజీసర్పంచ్ సంతోష్, మాజీ ఎంపీటీసీ గడ్డం లక్ష్మణ్, నాయకులున్నారు.

కామారెడ్డిటౌన్ : జిల్లా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ జన్మదినం సందర్భంగా అడ్లూర్ పాఠశాలలో నోట్ పుస్తకాలు, సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, నియెజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్, నాయకులు అజమాత్, అతీక్, అబ్దుల్, సిద్దిక్ తదితరులు పాల్గొన్నారు.

ముత్యంపేట బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడిగా ముత్తి బుచ్చిరాజు

దోమకొండ, జూన్ 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముత్యంపేట బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడిగా ముత్తిబుచ్చిరాజును గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీసీట్లు సాధించడమే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అనంతరం మోదీప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో దోమకొండ మండల అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, కార్యదర్శి అంజన్‌రెడ్డి, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, బీసీమోర్చా అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు తిరుపతిరెడ్డి, మహేందర్‌రెడ్డి, తిరుపతి, నరేన్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, మధుసూ దన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సారెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

● బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి



యోగాసనాలు వేస్తున్న బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడటౌన్ , జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులకు నిర్వహించిన యోగా తరగతుల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా నేటికాలంలో ఎంతో అవసరమన్నారు. యోగా చేయడంతో శారీరక, మానసిక ఆరోగ్యం బాగుంటుందన్నారు. అనంతరం ఆమె కూడా ఉద్యోగులతో కలిసి యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు తదితరులున్నారు.

రాజంపేటలో కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

రాజంపేట, జూన్ 19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గడ్డమీది నిద్విత్ అనే బాలుడి పై కుక్కలగుంపు దాడిచేయడంతో గాయపడినట్లు ఆయన తల్లిసంతోష తెలిపారు. బుధవారం సాయంత్రం ట్యూషన్ వెళ్తున్న బాలుడిపై కుక్కలగుంపు ఒక్కసారిగా దాడిచేసిందని, బాలుడి తల్లి అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఆమెపై సైతం దాడిచేశాయి. దీంతో స్థానికులు వాటిని తరిమివేసి బాలుడిని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువైందని గ్రామపంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సహాయ ఉపకరణాలు అందించేందుకు దరఖాస్తుచేసుకోవాలి

కామారెడ్డిటౌన్, జూన్ 19(ఆంధ్రజ్యోతి):జిల్లాలోని దివ్యాంగులకు అందించే సహాయ ఉపకరణాలు అందించేందుకు దరఖాస్తు గడువు ఈనెల 27 వరకు పొడగించడం జరిగిందని ఐసీడీఎస్ పీడీ ప్రమీల తెలిపారు. ఆసక్తి గల వారు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నెమలి సాయి ఆలయంలో పూజలు

నసురుల్లాబాద్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): నసురుల్లాబాద్ మండలంలోని నెమలి ఆలయంలో గురువారం భక్తులు సాయి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ నెమలి సాయి ఆలయం మినీ షిరిడీగా అవతరించిందన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

రైతులు ఫార్మర్ ఐడీ కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

నసురుల్లాబాద్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): మిర్జాపూర్ క్లస్టర్‌లోని రైతులందరూ ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏఈవో గ్రీష్మ అన్నారు. గురువారం మిర్జాపూర్ రైతువేదికలో ఆమె మాట్లాడుతూ రైతులందరూ ఫార్మర్ ఐడీ రిజిస్ట్రేషన్ చేసుకుంటేనే కేంద్రప్రభుత్వ పథకాలైన ప్రధానమంత్రి కిసాన్ సమన్ నిధి, ఫసల్‌బీమా, సాయిహెల్త్ కార్డు వంటి పథకాలు వర్తిస్తాయని ఆమె అన్నా రు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

'పథకాలను వినియోగించుకోవాలి'

నసురుల్లాబాద్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో గిరిజనుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఉత్కర్ష అభియాన్ పథకం ప్రవేశపెట్టామని గిరిజన ఆశ్రమ పాఠశాల బాన్సువాడ ప్రధానోపాధ్యాయిని విజయభారతి అన్నారు. గురువారం మండలంలోని సంఘం తండా, సంఘం గ్రామాలలో గిరిజనులకు గ్రామసభ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీచర్లు సుజాత, సునీ త, అనసూయ, జయ, మాజీ ఎంపీపీ విటల్, ప్రతాప్ తండావాసులు, తదితరులు పాల్గొన్నారు..

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మద్నూర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : డోంగ్లి మండలం నుంచి అక్రమంగా ఇసుక మహారాష్ట్రకు తరలిస్తుండగా రెవెన్యూ అధికారులు పట్టుకొని మద్నూర్ పోలీసులకు అప్పగించారు. పోతంగల్, సిర్పూర్ మంజీరా ప్రాంతం నుంచి మహారాష్ట్రకు చెందిన ట్రాక్టర్‌ను పట్టుకొని అనుమతి పత్రాల కోసం అడుగగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్లను సీజ్‌చేసి మద్నూర్ పోలీస్‌స్టేషన్‌లో సేఫ్‌క్లస్టర్ కోసం తరలించినట్లు డోంగ్లి ఆర్ఐ సాయిబాబా తెలిపారు.

41 వాహనాలకు జరిమానాలు

బీర్కూర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న 41 వాహనదారులకు జరిమానాలు విధించినట్లు పోలీసులు తెలిపారు. రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.

స్పోర్ట్స్‌స్కూల్ ప్రవేశం కోసం ఎంపికలు

మహమ్మద్‌నగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశం కోసం గురువారం నిజాంసాగర్, మహమ్మద్ మండలాలకు చెందిన విద్యార్థులకు ఎంపిక పరీక్షలు నిర్వహించినట్లు ఎంఈవో అమర్‌సింగ్ తెలి పారు. జిల్లాస్థాయి ఎంపికకు నిజాంసాగర్‌కు చెందిన దీక్షిత, అశ్రీత్, మహ మ్మద్‌నగర్‌కు చెందిన బింధుశ్రీ, వైష్ణవిలు ఎంపికయ్యారని తెలిపారు.

ఇబ్బందులు కలగకుండా బియ్యం పంపిణీ చేయాలి

● అదనపు కలెక్టర్ విక్టర్



రేషన్ బియ్యం పంపిణీని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

సదాశివనగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రేషన్ బియ్యాన్ని లబ్ధిదారులకు ప్రయోజనార్థం మూడునెలలకు ఒకేసారి పంపిణీ చేపట్టిందని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ అన్నారు. గురువారం మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌డీలర్లు సమయపాలన చూడకుండా లబ్ధిదారులకు ఇబ్బందులు కల గకుండా సకాలంలో రేషన్ బియ్యం అందేలా చూడాలన్నారు. మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేశామన్న లబ్ధిదారులు ఓర్పుతో రేషన్ బియ్యాన్ని పొందాలని, డీలర్లు ఎలాంటి లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, సీడీసీ చైర్మన్ ఇర్షాద్, రాజలింగం పాల్గొన్నారు.

జొన్నల నిధులు విడుదల

కామారెడ్డిటౌన్, జూన్ 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మద్దతు ధర కింద కొన్న జొన్నల కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం నుంచి మొదటి విడుతగా రూ.20 కోట్లు విడుదలైనట్లు తెలంగాణ మార్క్‌ఫెడ్ మేనేజర్ మహేష్ కుమార్ తెలిపారు. వీటిని నేరుగా రైతుల అకౌంట్లలోకి జమచేశామని మిగిలినవి విడతలవారిగా రానున్న వారం రోజుల్లో విడుదల చేస్తామన్నారు.

రూ.25 వేల నగదు అందజేత



నగదును అందిస్తున్న టీపీసీసీ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి

కామారెడ్డిటౌన్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని సాయిబాబా కమిటీకి రూ.25 వేల నగదును విరాళంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డిలో ప్రసిద్దిగాంచిన సాయిబాబా ఆలయ అభివృద్ధిలో తనవంతు సాయం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాలను అభివృద్ధి చేసే బాధ్యత ప్రతిఒక్కరూ తీసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో మాజీకౌన్సిలర్ సుధాకర్, చాట్ల వంశీ, రంగరమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వర్షపు నీటిని ఒడిసిపట్టేలా ఇంకుడు గుంత నిర్మాణం

పెద్దకొడప్‌గల్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): భూగర్భజలాలు పెంపొందించేందుకు గాను ప్రభుత్వం ఆయా ప్రాంతాలలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతుంది. ఈపాటికే ఇంకుడు గుంతలను వివిధ ప్రాంతాలలో నిర్మిస్తున్న అధికారులు వాననీటిని ఒడిసి పట్టేలా నూతనంగా నిర్మిస్తున్న గృహ సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, అటవీ ప్రాంతాలను ఎంచుకుంది. దీంతో వివిధ ప్రాంతాలలో ప్రజలతో పాటు అధికారులు ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ క్రమంలోనే పెద్దకొడప్‌గల్ పంచాయతీ కార్యాలయం ఎదుట ఇంకుడు గుంతను నిర్మించినట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు.

బైక్ ఢీకొని బాలుడికి గాయాలు

భిక్కనూరు, జూన్ 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని బస్వాపూర్ గ్రామంలో బైక్ ఢీకొనడంతో బాలుడి తీవ్రగాయాలయ్యాయి. గ్రామస్థుల కథనం ప్రకారం గురువారం గ్రామానికి చెందిన నమిలిగారి భూషణం కుమారుడు ఇంటిముందు ఆడుకుంటుండగా గుర్తుతెలియని వ్యక్తి ద్విచక్రవాహనంతో బాలుడిని ఢీకొని పరారయ్యాడని తెలిపారు. ఈ ప్రమాదంలో బాలుడికి గాయాలయ్యాయని, ఈ మేరకు పోలీసులకు సమాచారం అందజేసి గాయపడిన బాలుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

బాధితులకు సాయం

రామారెడ్డి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ హయాంలోనే బాధిత కుటుంబాలకు న్యాయం జరుగుతుందని రామారెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి లక్ష్మాగౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ఇసన్నపల్లి, గిద్ద, కన్నాపూర్, రంగంపేట వివిధ గ్రామాల్లో గురువారం బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రామారెడ్డి మండల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు సామల శీలాసాగర్, కాంగ్రెస్ మండల నాయకులు నారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రవీందర్ రావు, కన్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకట స్వామి, మాజీ ఉపసర్పంచ్ అంజల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

'పట్టుదలతో చదివి ఉన్నత మార్కులు సాధించాలి'

రామారెడ్డి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత మార్కులు సాధించుకోవాలని రామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణ పేర్కొన్నారు. గురువారం కళాశాల వద్ద విద్యార్థిని, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు వెంకట్ రాజు, రమేష్ సిద్దయ్య, అశోక్ గౌడ్, తిరుపతి, నాగేశ్వర్, ప్రసాద్, లైబ్రేరియన్ భరత్ కుమార్, లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

మాచారెడ్డిలో దివ్యాంగులకు చికిత్సలు

మాచారెడ్డి, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): భవిత సెంటర్‌లో నిర్వహించిన ఫిజియోథెరపీ శిబిరంలో భాగంగా గురువారం దివ్యాంగులకు వైద్యుడు నవీన్‌సాయి ఫిజియోథెరపీకి చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో దేవేందర్‌రావు మాట్లాడుతూ భవిత సెంటర్‌లో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలని, దివ్యాంగులకు వైద్య పరీక్షలు, పరికరాలను అందజేస్తున్నారు. బడిబాట కార్యక్రమంలో శిబిరాన్ని నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్పీ మంజుల పాల్గొన్నారు.

ఐలాపూర్‌లో విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

లింగంపేట, జూన్ 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఐలాపూర్ శివారులో ఐలాపూర్‌కు చెందిన కుంట అల్లూరికి చెందిన ఎద్దు గురువారం విద్యుదాఘాతంతో మృతిచెందింది. ఎప్పటి లాగే మేతకు వెళ్లిన ఎద్దు డీటీఆర్ ఫీడర్ వద్ద ఎద్దుకు విద్యుదాఘాతం జరిగినట్లు వారు తెలిపారు. ఎద్దు విలువ రూ.50వేల వరకు ఉంటుందని వారు తెలిపారు.

అధికంగా ఫీజులు వసూలు చేస్తే చర్యలు

● మండల విద్యాశాఖ అధికారి అమర్‌సింగ్

నిజాంసాగర్, జూన్ 19 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్‌పాఠశాలలు అధికంగా ఫీజులు వసూలు చేస్తే కఠినచర్యలు తప్పవని విద్యాశాఖ మండలాధికారి అమర్‌సింగ్ తెలిపారు. గురువారం నిజాంసాగర్ మండలంలోని సాయి పబ్లిక్ స్కూల్‌ను ఆయన తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. పాఠశాలలో నిర్ణీత ఫీజులను మాత్రమే వసూలు చేయాలని ఆయన సూచించారు.

మహమ్మద్‌నగర్ : మహమ్మద్‌నగర్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలలను ఎంఈవో అమర్‌సింగ్ తనిఖీ చేశారు. పాఠశాలలో నిర్ణీత ఫీజులు వసూలు చేయాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాఠశాలలో పుస్తకాలు, డ్రెస్సులు విక్రయించకూడదని తెలిపారు. పాఠశాలలోని పరిసరాలు



రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈవో

ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని విద్యార్థులకు చదువుతో పాటు క్రీడల్లో ఆసక్తి చూపే విధంగా చర్యలు తీసుకోవాలని, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచుకోవాలని, శానిటేషన్ చేసి సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ పాఠశాలల ప్రిన్సిపాళ్లకు సూచించారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్ - కరాటే కిడ్
ప్రియా 70 - భైరవం
ప్రియా 35 - తొలిప్రేమ

బాన్సువాడ

మహేశ్వరి - కుబేర
వెంకటేశ్వర - శ్రీశ్రీశ్రీరాజావారు

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

